


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
మే 18, 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## ఇంజినీరింగ్‌లో తొలిసారి బాలికకు తొలి స్థానం



- 156.63 మార్కులతో రుషి అగ్రస్థానం
- రాష్ట్ర చరిత్రలో కొత్త రికార్డు నమోదు
- వ్యవసాయ విభాగంలో అహ్మద్‌కు తొలి ర్యాంకు
- 150.17 మార్కులతో ప్రతిభ చాటిన విద్యార్థి
- ఇంజినీరింగ్‌లో 73.36 శాతం ఉత్తీర్ణత
- వ్యవసాయ-ఫార్మసీలో 86.27 శాతం ఫలితాలు
- అగ్ర ర్యాంకుల్లో అబ్బాయిల ఆధిక్యం
- ఉత్తీర్ణతలో మాత్రం అమ్మాయిలదే పైచేయి
- హైదరాబాద్ విద్యార్థుల ప్రతిభ మెరుపులు
- తొలి పది స్థానాల్లో నగర విద్యార్థుల హవా
- జాతీయ పరీక్షల్లో రాణించినవారికే ఇక్కడా విజయం
- జేఈఈ ప్రతిభావంతులకు ఎప్‌సెట్‌లోనూ అగ్రస్థానాలు

హైదరాబాద్: తెలంగాణ ఎప్‌సెట్-2026 ఇంజినీరింగ్ విభాగంలో తొలిసారిగా ఓ అమ్మాయి తొలి ర్యాంకు సాధించి చరిత్ర సృష్టించింది. మేడ్చల్ జిల్లా ఉప్పల్‌కు చెందిన విద్యార్థిని మల్లాది రిషి 160కి 156.63 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఇంజినీరింగ్ విభాగంలో బాలిక తొలి ర్యాంకు సాధించడం ఇదే తొలిసారి అని అధికారులు తెలిపారు. వ్యవసాయ-ఫార్మసీ విభాగంలో హైదరాబాద్ ఆసిఫ్‌నగర్‌కు చెందిన ముఖరాం అహ్మద్ 150.17 మార్కులతో మొదటి ర్యాంకు సాధించాడు. ప్రవేశ పరీక్ష ఫలితాలను ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు జేఎన్‌టీయూహెచ్‌లో విడుదల చేశారు. ఈసారి ఇంజినీరింగ్ విభాగంలో 73.36 శాతం మంది ఉత్తీర్ణులవగా, వ్యవసాయ-ఫార్మసీ విభాగంలో 86.27 శాతం మంది అర్హత సాధించారు. ఇంజినీరింగ్‌లో తొలి పది స్థానాల్లో ఎనిమిది మంది అబ్బాయిలు నిలవగా, వ్యవసాయ విభాగంలో ఏడుగురు అబ్బాయిలే ఉన్నారు. అయితే మొత్తం ఉత్తీర్ణతలో మాత్రం అమ్మాయిలదే పైచేయిగా నిలిచింది. ఇంజినీరింగ్‌లో అమ్మాయిల ఉత్తీర్ణత 73.72 శాతం కాగా, అబ్బాయిలది 73.10 శాతం నమోదైంది. వ్యవసాయ విభాగంలో అమ్మాయిల ఉత్తీర్ణత 86.76 శాతం ఉండగా, అబ్బాయిలది 84.70 శాతం. తొలి పది ర్యాంకర్లలో ఇంజినీరింగ్‌లో ఇద్దరు, వ్యవసాయ విభాగంలో ముగ్గురు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులు ఉన్నారు. మిగిలిన వారిలో ఎక్కువ మంది హైదరాబాద్‌కు చెందినవారే కావడం విశేషం. జాతీయ స్థాయి జేఈఈ పరీక్షలో అగ్ర ర్యాంకులు సాధించిన పలువురు విద్యార్థులు ఎప్‌సెట్‌లోనూ అగ్రస్థానాలు దక్కించుకున్నారు.



## ధాన్యం కొనుగోళ్లకు కేంద్రమే డబ్బులు ఇస్తుంది

- రైతుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసిన కిషన్‌రెడ్డి
- ధాన్యం కొనుగోళ్లకు మొత్తం డబ్బు కేంద్రానిదే
- మరి ఆలస్యం ఎందుకని రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు
- రైతు హామీల్లో కాంగ్రెస్ విఫలం
- బోనస్ పేరుతో మాట తప్పిందని ఆరోపణ

హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం వరికి కనీస మద్దతు ధర పెంచినా రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతుల ధాన్యం ఇంకా కల్లాల్లోనే ఉందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన మొత్తం నిధులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తోందని తెలిపారు. రాష్ట్రంపై ఒక్క రూపాయి భారం లేకపోయినా కొనుగోళ్లలో జాప్యం ఎందుకు జరుగుతోందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.యూపీఏ హయాంలో క్వింటా ధాన్యానికి రూ.1,300 మద్దతు ధర ఉండేదని, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం దాన్ని రూ.2,360కు పెంచిందని పేర్కొన్నారు. రైతు డిక్లరేషన్ను,

(మిగతా 2వ పేజీలో)



## రెండున్నరేళ్లలో రాష్ట్రానికి కాంగ్రెస్ చేసిందేమీ లేదు

- కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ సాధ్యం
- బండి సంజయ్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలి
- మైనర్ బాలిక కేసులో నిష్పాక్షిక విచారణకు డిమాండ్
- హామీలు మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం
- వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని శ్రేణులకు పిలుపు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వెనుక కేసీఆర్ పోరాట పటిమే ప్రధాన కారణమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. 'తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ చచ్చుడో' అనే నినాదంతో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసిన నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నడూలేని స్థాయిలో అభివృద్ధి జరిగిందని, కానీ కాంగ్రెస్ రెండున్నరేళ్ల పాలనలో చేసిందేమీ లేదని విమర్శించారు. హస్తినాపురంలోని జీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఎల్‌బీనగర్ నియోజకవర్గ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మైనర్ బాలికపై జరిగిన అత్యాచార ఘటనలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమని పేర్కొన్నారు. ఎనిమిది రోజుల పాటు నిందితుడిని దాచిపెట్టి, బాధిత కుటుంబాన్ని బెదిరించారని ఆరోపిస్తూ కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను

(మిగతా 2వ పేజీలో)

## ఇరాన్ వార్ ఎఫెక్ట్: అమెరికాలో మండిపోతున్న ధరలు, ట్రంప్‌కు చిక్కులు




- ప్రజల ఆర్థిక పరిస్థితి తనకు ముఖ్యం కాదన్న ట్రంప్
- ట్రంప్ విధానాలతోనే ఆర్థిక భారం పడుతోందని డెమొక్రాట్ల విమర్శ
- దేశ భద్రతే ముఖ్యమని, ఇది తాత్కాలికమేనని రిపబ్లికన్ల వాదన
- అమెరికాలో గ్యాలన్ గ్యాస్ ధర 4.51 డాలర్లకు చేరిక

## రష్యా చమురుపై అమెరికా ఆంక్షలతో కొత్త చిక్కులు

- రష్యా చమురుపై అమెరికా ఆంక్షల మినహాయింపునకు ముగింపు
- ఇరాన్ యుద్ధంతో ఇప్పటికే అస్థిరంగా చమురు సరఫరా
- భారత్‌పై ఒకేసారి రెండు వైపుల నుంచి ఇంధన ఒత్తిడి
- ఇటీవలే రూ.3 పెరిగిన ఇంధన ధరలు.. మళ్లీ పెరిగే అవకాశం







## యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం యూనిట్-3లో ఎగసిపడిన మంటలు

- యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం
- టర్బైన్ వద్ద చెలరేగిన మంటలు
- ఆయిల్ లీకేజీ వల్లే ప్రమాదమని ప్రాథమిక నిర్ధారణ
- ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు
- ఘటనపై అంతర్గత విచారణకు ఆదేశం

## జైలు భోజనం ముట్టని భగీరథ్.. పాలు, బ్రెడ్డుతోనే తొలిరోజు!

- పోక్సో కేసులో చర్లపల్లి జైలుకు బండి భగీరథ్
- సాధారణ ఖైదీలతో కలిపి బ్యారక్‌లో ఉంచిన అధికారులు
- 10 రోజుల కస్టడీకి కోర్టులో పిటిషన్ వేయనున్న పోలీసులు
- విచారణకు ఎఫ్ఎస్ఎల్‌కు భగీరథ్ ఐఫోన్, ఇతర ఆధారాలు





## ఆ ఆరు రోజులు తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వర్షమే!

- తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరిక
- మే 19 నుంచి 24 వరకు అత్యంత తీవ్రంగా వడగాలులు
- 45 డిగ్రీలు దాటి రికార్డు స్థాయి ఉష్ణోగ్రతల నమోదుకు అవకాశం
- ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లవద్దని సూచన

# ఘనంగా శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ పున ప్రతిష్ట

**- పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్ ఏనుగుల అనిల్ యాదవ్**







**బాలాపూర్, వార్త మిర్రర్** హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మీర్ పేట్ 60వ డివిజన్ లోని కమల నెహ్రూ నగర్ కాలనీలో శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవత పున ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు జరిగిన అమ్మవారి శాంతి కళ్యాణం కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, ధనలక్ష్మి రాజకుమార్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అబ్బనమోని గోపి యాదవ్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆలయ కమిటీ చైర్మన్ బొమ్మ కంటి దయానంద్ ముదిరాజ్, కుమార్ ముదిరాజ్, సాయం వెంకటేష్ ముదిరాజ్, పులకరం శివశంకర్ ముదిరాజ్ ఐతరాజు వెంకట్, మేకల కృష్ణ ముదిరాజ్, రామకృష్ణ ముదిరాజ్, , దిండు మహేందర్, ముక్కాముల లక్ష్మణ్ యిదవ్, బక్కతట్ల కృష్ణ యాదవ్, వనం నరసింహ్మా తదితరులు పాల్గొన్నారు



# శ్రీమద్భాగవత కథా కార్యక్రమానికి- కపిల్ కుమార్ అగర్వాల్ కు ప్రత్యేక ఆహ్వానం

**- కథ వక్త సూర్య ప్రకాష్ ను ఘనంగా సన్మానించిన- కృష్ణ గోపాల్ సేవా సమితి బృందం**

వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో



హైదరాబాద్ బేగం బజార్ రిద్ది సిద్ధి మహిళా మండలి ఆధ్వర్యంలో శ్రీ మద్భా గవత కథ మే 18 నుండి మే 24 వరకు నిర్వహించబడుతోంది ఈ కార్యక్రమానికి కృష్ణ గోపాల్ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ ని సగర్వంగా ఆహ్వానం పలికారు. ఆహ్వాన పలికిన సూర్య ప్రకాష్ ను ఘనంగా కృష్ణ గోపాల్ సేవా సమితి బృందం వారిని ఘనంగా సన్మానించారు. కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ ఇలాంటి అద్భుత పుణ్యకార్య కార్యక్రమాల్లో నేను పాల్గొనడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు

# ఘనంగా కాప్రా చెరువు పునరుద్ధరణ వేడుకలు కాప్రా చెరువుకు మహర్దశ

**- కాప్రా చెరువు సుందరీకరణకు 35 కోట్ల**

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**









**కాప్రా, వార్తా మిర్రర్, మే 17** : కాప్రా చెరువు వద్ద పునరుద్ధరణ, సుందరీకరణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి తన లక్ష్యం అని అన్నారు. తాను ఎన్నికైన రెండున్నర సంవత్సరంలో వందల కోట్ల రూపాయల నిధులతో ప్రతి డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను 80 శాతం నెరవేర్చమని, మిగతా 20 శాతం కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గంలో మిగిలి ఉన్న మరో నాలుగు చెరువులను అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు. అన్ని ప్రాంతాల్లో స్మశాన వాటికల ఆధునీకరణ జరిగిందన్నారు. 50 కోట్ల నిధులతో 100 పడకల ఆసుపత్రికి నిర్మాణానికి పునాది పడిందని త్వరలోనే పనులు పూర్తిచేసుకుని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు. మెడిసిన్ లో ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఐదేళ్లపాటు ఫీజులు బిఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో రోడ్లకు మహార్ధశ వచ్చిందన్నారు. కాప్రా ప్రాంత ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమం ప్రజల్లో ఆనందాన్ని కలిగించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాప్రా చెరువును సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం 35 కోట్ల రూపాయల ప్రత్యేకంగా నిధులు కేటాయించిందని తెలిపారు. చెరువు పరిసరాలను పచ్చదనంతో అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలు ఉదయం, సాయంత్రం వేళల్లో ఆహ్లాదకరంగా గడిపేలా వాకింగ్ ట్రాక్‌లు, పార్కులు, లైటింగ్, విశ్రాంతి ప్రదేశాలు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా కాప్రా చెరువు సుందరీకరణ కోసం సుమారు రూ. 35 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయిన తర్వాత కాప్రా చెరువు నగరంలో ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని, స్థానిక ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మెన్ రావుల శ్రీధర్ రెడ్డి మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు , ప్రభుదాస్, శ్రీనివాస్ రెడ్డి , గొల్లురి అంజయ్య, పన్నాల దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, సాయి జెన్ శేఖర్ , బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, గంధం నాగేశ్వర్ రావు , బండారు నీలం రెడ్డి , ఎమ్ కే బద్రుద్దీన్, వంజరి ప్రవీణ్ కరిపే, గంప కృష్ణ, దామోదర్, రాంచందర్ గౌడ్,సంజీవ రెడ్డి, రేగుల సతీష్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు : కాప్రా చెరువు పునరుద్ధరణ వేడుకల్లో భాగంగా బిఆర్ఎస్ కాప్రా డివిజన్ అధ్యక్షుడు బైరీ నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో వేదిక ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కాప్రా చెరువు ఆవిర్భావం నుంచి నేటి వరకు చెరువు తీరుపై లఘు చిత్రాన్ని ప్రదర్శించారు.







# ఘనంగా భానూరి వారి నూతన పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవం

**ప్రణవ్ తేజ్ ను ఆశీర్వదించిన పలు పార్టీల నాయకులు- బంధుమిత్రులు**

యాదాద్రి వార్త ప్రతినిధి

యాదగిరిగుట్ట గంగసానిపల్లి గ్రామ వాస్తవ్యులు ప్రముఖ రియాల్టర్ భానూరి వెంకటేష్-సుమలతల కుమారుడు చిరంజీవి ప్రణవ్ తేజ్ నూతన పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమాన్ని విజయ గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ రియాల్టర్, ప్రణవ్ తేజ్ పెద్దనాన్న బండారు ఆంజనేయులు వారి కుటుంబ సభ్యులు పాల్గొని ప్రణవ్ తేజ్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి పలు పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బంధుమిత్రులు పాల్గొన్నారు

# ఆలేరు నియోజకవర్గంలోని పలు మండలాల్లో రైతు సమస్యలపై కందాడి మణిపాల్ రెడ్డి వినూత్న ప్రచారం

**- రైతు ఆత్మహత్యలకు ప్రభుత్వాలే బాధ్యత వహించాలి**

**- తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు కందాడి మణిపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు**





**వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో**

తెలంగాణ రాష్ట్రంలో రైతుల పరిస్థితి రోజురోజుకు దయనీయంగా మారుతోందని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు కందాడి మణిపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రైతు కష్టపడి పండించిన ధాన్యానికి సరైన ధర లేకపోవడం, కొనుగోలు కేంద్రాల్లో ఆలస్యం, దళారుల దందా కారణంగా అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆరోపించారు. "రైతు నాలుగు నెలలు రేయింబవళ్లు శ్రమించి పంట పండిస్తే, అమ్ముకునేందుకు మరో మూడు నెలలు నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెక్కలు ముక్కలు చేసుకుని పంట పండించిన రైతుకు న్యాయం చేసే వారు లేకపోవడం దురదృష్టకరం" అని మణిపాల్ రెడ్డి పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లలో దళారుల ఆధిపత్యం పెరిగిపోయిందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం క్వింటాల్ ధాన్యాన్ని రూ. 2,300లకు కొనుగోలు చేస్తున్నప్పటికీ, అత్యవసర అవసరాల కోసం రైతులు దళారులకు రూ. 1,700కే అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. దీంతో ప్రతి క్వింటాల్‌పై రైతుకు సుమారు రూ. 600 నష్టం వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట సాగు కోసం రైతులు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకుంటున్నారని, ఆ అప్పులు తీర్చలేక చివరకు తక్కువ ధరకే ధాన్యాన్ని దళారులకు అమ్ముకోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి చెల్లింపులు ఆలస్యం కావడం వల్ల రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంటున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అవినీతి అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు రోజుల తరబడి ధాన్యం కళ్లాల్లోనే నిల్వ ఉంచాల్సి వస్తోందని విమర్శించారు. సరైన రక్షణ లేక ధాన్యం తడిసి నష్టపోతుండగా, రైతుల కళ్లల్లో కన్నీళ్లు మాత్రమే మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పెరుగుతున్న రైతు ఆత్మహత్యలు ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనమని ఆయన అన్నారు. "రైతు ఆత్మహత్య చేసుకుంటే దాన్ని సాధారణ మరణంగా కాకుండా ప్రభుత్వ హత్యగా పరిగణించాలి. రైతు బతికితేనే దేశం బతుకుతుంది" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రైతుల పట్ల ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని, దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేసింది. రైతుకు గిట్టుబాటు ధర, తక్షణ చెల్లింపులు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది.

# పెట్రోల్, డీజిల్, ధరల పెంపు తో ప్రజలపై పెను భారం...

### సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, ఎండి పాషా, గంగాదేవి సైదులు, గోశిక కరుణాకర్..



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 17

దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో దేశ ప్రజల పెనుబారం మోపుతున్న మోడీ సర్కార్ అని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆదివారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని బస్టాండ్ ఎదురుగా పెట్రోల్ బంక్ ఎదురుగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తికాగానే డీజిల్, పెట్రోల్, ధరలను పెంచి ప్రజల ను మరోసారి మోసం చేసిందని అన్నారు. డీజిల్, పెట్రోల్, ధరల పెరుగుదల వల్ల అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని అన్నారు. నిత్యవసర ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇరాన్-ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్, రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే అని విరుచుకుపడ్డారు. ఎన్నికల ముందు బిజెపి ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం అని పదే పదే ప్రకటించినది అని గుర్తు చేశారు. ఫలితాలు వచ్చి పది రోజులు దాటగానే 3రూపాయలకు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే అని అన్నారు. కేవలం ఓట్ల కోసం ఎన్నికల కోసం మోడీ అబద్ధాలు చెబుతున్నారని ప్రజలు భావిస్తున్నారని, ఇది విశ్వాస ఘాతకం, అవుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్, ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గంగాదేవి సైదులు, గోశిక కరుణాకర్, నాయకులు ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, కొండే శ్రీశైలం, బోయి యాదయ్య, తూర్పునూరి మల్లేశం, కందగట్ల ఆనంద్, భావనలపల్లి స్వామి, యాట బాలరాజు, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, ఎండి రహీం, మానే శాలయ్య, భీమగొని బాలరాజు, యాట ముత్యాలు, వల్లూరి నరసింహ, పాల్గొనడం జరిగింది..

# మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా తీవ్రమైన నేరం.

### ట్రాఫిక్ సీఐ విజయ్ మోహన్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 17

చౌటుప్పల్ మండల గ్రామం పంతంగి టోల్గేట్ ప్లాజా లోని ట్రాఫిక్ సీఐ విజయ్ మోహన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమ నిబంధన గురించి ద్విచక్ర వాహదారులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెల్మెట్ అనేది ప్రమాదాలు జరిగినప్పుడు లేదా పడినప్పుడు తలకు మరియు మెదడుకు తీవ్రమైన గాయాలు కాకుండా రక్షించే ఒక ముఖ్యమైన భద్రతా పరికరం.ప్రాణాల రక్షణ రోడ్డు ప్రమాదాలు లేదా ఇతర ఆటలలో తలకు తగిలే ప్రాణాంతక గాయాల నుంచి హెల్మెట్ కాపాడుతుంది. ప్రమాదం జరిగినప్పుడు తలపై పడే బలమైన ఒత్తిడిని హెల్మెట్ తనలోకి తీసుకుని మెదడుపై పడే ప్రభావాన్ని తగ్గిస్తుంది.అని అన్నారు..మద్యం సేవించి వాహనం నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్) చట్టరీత్యా తీవ్రమైన నేరం. మోటారు వాహనాల చట్టం ప్రకారం, రక్తంలో ఆల్కహాల్ పరిమితి 100 మాల్ రక్తానికి 30 యంగ్ (బి.ఏ.సి 0.03%) కంటే ఎక్కువగా ఉండకూడదు. ఈ పరిమితి దాటితే భారీ జరిమానాలు, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు, మరియు జైలు శిక్ష విధించబడతాయి. నిబంధనలు మరియు జరిమానాలు మొదటిసారి పట్టుబడితే రూ. 10,000 వరకు జరిమానా మరియు 6 నెలల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది.రెండవసారి పట్టుబడితే రూ. 15,000 వరకు జరిమానా మరియు 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించవచ్చు.దీనితో పాటు మీ డ్రైవింగ్ లైసెన్స్ (డీల్ ) కనీసం 3 నెలల నుండి శాశ్వతంగా రద్దు అయ్యే అవకాశం ఉంటుంది. రోడ్డు ప్రమాదాలు డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల అటెన్షన్ తగ్గి ప్రాణాంతకమైన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.బీమా వర్తించదు మీరు తాగి ప్రమాదానికి గురైతే, మీ మోటారు వాహన బీమా (ఇన్సూరెన్సు ) వర్తించదు నష్టాన్ని మీరే భరించవలసి ఉంటుంది. అన్నారు... ఈ కార్యక్రమంలో ద్విచక్ర వాహదారులకు తదితరులు పాల్గొన్నారు..

# కుమ్మరుల హక్కుల సాధనకు భారీ బహిరంగ సభ నిర్వహించాలి: రాష్ట్ర అధ్యక్షుడు నడికుడి జయంత్ రావు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 17: తెలంగాణ రాష్ట్ర కుమ్మరుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా భారీ బహిరంగ సభ నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నడికుడి జయంత్ రావు పిలుపునిచ్చారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఫ్యాకల్టీ క్లబ్‌లో నిర్వహించిన తెలంగాణ కుమ్మర రాష్ట్ర, 33 జిల్లాల కార్యవర్గ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై విస్తృతంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశంలో కుమ్మర వర్గానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్‌గిరి దయానంద్ పలు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం మాట్లాడుతూ, 33 జిల్లాల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి భారీ బహిరంగ సభ నిర్వహణకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానించాలని సూచించారు. సభ ప్రారంభ ఉపన్యాసాన్ని డాక్టర్ కంభంపాటి సత్యనారాయణ నిర్వహించగా, కార్యక్రమ నిర్వహణలో ప్రధాన కార్యదర్శి దయానంద్ పలు అంశాలపై చర్చించి తీర్మానాలను ఆమోదించారు. బహిరంగ సభ నిర్వహణకు అవసరమైన ఆర్థిక వనరుల సేకరణ బాధ్యతలను ఆమంచి రాజలింగంకు అప్పగించారు. ఈ సందర్భంగా కుమ్మర వర్గ సంక్షేమానికి సంబంధించి పలు కీలక డిమాండ్లపై తీర్మానాలు చేశారు. రాష్ట్రంలో మట్టి పాత్రల ఉత్పత్తికి ప్రభుత్వ సహకారం అందించేందుకు సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాలని, కుమ్మర కార్పొరేషన్ ఏర్పాటు చేసి పూర్తిస్థాయి పాలకవర్గంతో రూ.200 కోట్లు కేటాయించాలని కోరారు. అలాగే 33 జిల్లాల్లో వృత్తి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, 50 సంవత్సరాలు దాటిన వృత్తిదారులకు నెలకు రూ.5,000 ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కుమ్మరులను బీసీ-బి నుంచి బీసీ-ఏ జాబితాలో చేర్చాలని, ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రూ.5 కోట్లు కేటాయించాలని, ప్లాస్టిక్ నిషేధంపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని, కవయిత్రి మొల్ల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని కార్యవర్గం కోరింది. ఈ సమావేశంలో బండారి భిక్షపతి, కే. లక్ష్మీనారాయణ, టీకే శ్రీనివాస్, చందర్ రావు, రామన్‌కోల్ వీరేశం, రామచంద్రయ్య, నాగపురి నాగేష్, శ్యామ్ కుమార్, రాచకొండ కృష్ణయ్య, గుండాల గోవర్ధన్, జిల్లల శంకర్, కుమ్మరి సాయిలు, ఈఎన్ అశోక్, నాంపల్లి శ్రీనివాస్, మల్లెల ఉషారాణి, ఏరుకొండ శ్రీనివాస్, ఎగిరిశెట్టి వీరయ్య, నడికుడి కృష్ణ, నిమ్మలూరి శ్రీనివాస్, కుమ్మరి వెంకటేష్, తోగరి రఘు, నారాయణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా స్థాయి కార్యవర్గ సభ్యులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.

# ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా లాలాపేటలో గర్ష మోహన్ ఆధ్వర్యంలో భారీ ఉచిత వైద్య శిబిరం







సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 17: ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో బీజేపీ నాయకులు గర్ష మోహన్, గర్ష శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో లాలాపేట గడి స్కూల్‌లో ఘర్ష సాయిలు, నాగమణి జ్ఞాపకార్థం ఉప్పల్ టీఎక్స్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా హెల్త్ క్యాంపు మరియు రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమానికి డీసీ జ్యోతి, బీజేపీ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. శిబిరంలో వైద్య నిపుణులు ప్రజలకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందించారు. అలాగే రక్తదాన శిబిరంలో పలువురు యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆకుల శ్రీనివాస్, ఘర్ష మోహన్ రావు, మాడా ప్రమోద్ కుమార్, ఆకుల సంపత్, ఘర్ష శ్రవణ్ కుమార్, శశికాంత్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.



## మొదటి రెండు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 17జగిత్యాల పట్టణం కలెక్టరేట్ లోని ఆడిటోరియం లో జిల్లాలోని మండలాల్లో మండల స్థాయి మొదటి రెండవ ర్యాంకులు 10వ తరగతి విద్యార్థుల సన్మాన కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపతిపూర్ కు చెందిన రెండవ ర్యాంకు సాధించిన న్యాతగిరి సంజన, అయేషా లను రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా సన్మానపత్రం, మెమొంటో లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జిల్లా విద్యాధికారి కే.రాము ల తో పాటు మండల విద్యాధికారి రాఘవులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యూ.వి. రమణీ, ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, పులిశెట్టి సంజయ్ కుమార్, గాలి పుష్పలత, చింత శైలజ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పాడ్యమి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ..

### స్వామి వారికి పంచామృత అభిషేకం

### ముడుపు సమర్పణ, ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి మే 17

ఆదివారం భానువాసరే వైశాఖ మాసం శుక్ల పక్షం పాడ్యమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం, సూర్య భగవానుని విశిష్టత: ఆదివారం -- సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. .ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ పర్వదినం పురస్కరించుకొని జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది. తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్, ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, సహాయ కోశాధికారి వడ్ల గట్ట గోపి, సహా కార్యదర్శి భారతాల రాజసాగర్, చెన్నూరి శ్రీధర్, ఎలిమెల్ల సత్యనారాయణ, వేముల రాజేష్, యాంసాని శంకరయ్య, నాగరాజు, భీంరావ్, అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ని కలిసిన డబుల్ బెడ్రూమ్ లబ్ధిదారులు




వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :మే 17 :- మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ కె ఎల్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ని కలిసిన మహంకాల్-1 ఆర్ కె పురం, సరూర్ నగర్ ,మీర్ పేట్‌డబుల్ బెడ్రూమ్ లబ్ధిదారులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగత ప్రభుత్వంలో మహంకాల్-1 పరిధిలో వీరికి డబుల్ బెడ్రూమ్ ఇళ్లు మంజూరయ్యాయి. ప్రభుత్వ వైఫల్యం వల్ల హైకోర్టులో కేసు ఉండటం వల్ల వీరు ఇళ్లలోకి ప్రవేశించలేకపోయారు.ప్రజా పాలన ప్రభుత్వంలో 2025లో కోర్టు తుది తీర్పు వెలువరించింది. అనంతరం అధికారులు చేపట్టిన రీ-ఎంక్వైరీలో... మొత్తం లబ్ధిదారుల నుండి అర్హులైన 141 మందిని గుర్తిస్తూ జిల్లా కలెక్టర్ మరియు హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ కి నివేదికలు అందడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో అన్ని అనుమతులు ఉన్నప్పటికీ ఇళ్ల కేటాయింపులో ఆలస్యం జరుగుతోందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు.లబ్ధిదారుల సమస్యను సావధానంగా విన్న దేప భాస్కర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. అర్హులైన 141 మంది పేద కుటుంబాలకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఈ విషయాన్ని వెంటనే నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే లికిచ్చన్నగారి లక్ష్మారెడ్డి దృష్టికి, అలాగే మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి, ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరలోనే లబ్ధిదారులందరికీ గృహప్రవేశం కల్పించేలా పూర్తి బాధ్యత తీసుకుంటానని ఆయన లబ్ధిదారులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహంకాల్-1 పరిధిలోని డబుల్ బెడ్రూమ్ లబ్ధిదారులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

### జిల్లెలగూడ కమలానగర్‌లో ఘనంగా ముగిసిన వేసవి కరాటే శిక్షణ

### -- విజేతలకు బహుమతుల ప్రదానం

### చేసిన మాదారి సురేఖ



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :మే 17 :- మహేశ్వరం నియోజకవర్గం జిల్లెలగూడ కమలానగర్ కాలనీలోని బి.ఆర్. అంబేద్కర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన వేసవి కాల కరాటే శిక్షణ కార్యక్రమం ఆదివారం అత్యంత ఘనంగా ముగిసింది. గ్రాండ్ మాస్టర్ జి. నాగరాజు, మాస్టర్స్ శివ, మంజునాథ్, సంగీత ల ఆధ్వర్యంలో ఈ శిక్షణా శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ వేసవి శిక్షణలో స్థానిక చిన్న పిల్లలు, యువతీ యువకులు అత్యంత ఉత్సాహంతో, భారీ సంఖ్యలో పాల్గొని కరాటే మెళకువలను నేర్చుకున్నారు. శిక్షణ ముగింపు సందర్భంగా విద్యార్థుల ప్రతిభను నిరూపించేందుకు ప్రత్యేకంగా కరాటే పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ మాదారి సురేఖ హాజరై

పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన

విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వేసవి కాలంలో పిల్లల కోసం ఇలాంటి అద్భుతమైన కరాటే శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు గ్రాండ్ మాస్టర్ మరియు మాస్టర్స్ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.?ప్రతిరోజూ ఉదయాన్నే ఎంతో శ్రద్ధతో వచ్చి కరాటే నేర్చుకున్న విద్యార్థుల క్రమశిక్షణను ఆమె అభినందించారు. అందరూ ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మరిన్ని బహుమతులు సాధించాలని ఆమె ఆకాంక్షించారు.?ఈ ముగింపు వేడుకలో కరాటే మాస్టర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

### ఏపిఎం విజయలక్ష్మి

దేవరకొండ మే 17 వార్త మిర్రర్:

గ్రామీణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా స్థిరపడి, స్వయం ఉపాధితో అభివృద్ధి చెందడమే ముఖ్య లక్ష్యం అని మండల సమాఖ్య ఏపిఎం విజయలక్ష్మి పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం సీనియర్ సిఆర్పిలు దేవరకొండ పట్టణంలో ఉన్న మహిళ సమాఖ్య కార్యాలయంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు, వివో ఏ లకు నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామ సంఘాలు ప్రతినెల క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించుకొని, ఆర్థికపరమైన లావాదేవీలను పక్కాగా సమీక్షించుకోవడంపై మహిళలు ఆర్థికంగా ఎదుగుతారని తెలిపారు. గ్రామ సంఘాలు ఆర్థికంగా మరింత స్వయం సమృద్ధి మహిళ సంఘాల బలోపేతమే లక్ష్యం సాధించేలా సూచనలు చేశారు. క్రమం తప్పకుండా పొదుపులు చేసుకొని అంతర్గత రుణాలు తీసుకోవచ్చుని, అలాగే బ్యాంక్ లింకేజీ, శ్రీనిధి ద్వారా కూడా రుణాలు పొందవచ్చుని వివరించారు. ప్రతి మహిళ తమ కుటుంబ అవసరాలకు, వ్యాపారాలకు సరిపడేలా ప్రణాళికలు తయారు చేసుకొని వాటి ద్వారా అదనపు ఆదాయం పొందేందుకు కృషి చేయాలన్నారు. వివిధ వ్యాపారాలపై మహిళలకు శిక్షణ ఇప్పించి ఉత్పత్తి చేసిన వస్తువులను



మార్కెటింగ్ చేసుకొని ఆర్థికంగా ఎదగవచ్చున్నారు. వృద్ధుల సంఘాలు, కిషోర్ బాలికల సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగినప్పుడే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ సిఆర్పిలు జి. స్వరూప, బి. పూలమ్మ, గ్రామ సంఘాల అధ్యక్షురాలు, సీసీలు, వివో ఏ లు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సేవలకు అధికారిక గుర్తింపు
# కమిటీ భవిష్యత్ కార్యాచరణపై కేశవరావు నివాసంలో సమావేశం..

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 17:

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల సేవలు, త్యాగాలను అధికారికంగా గుర్తించి వారికి తగిన గౌరవం కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యులు శనివారం బంజారాహిల్స్‌లో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశవరావు నివాసంలో తొలిసారిగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిటీ భవిష్యత్ కార్యాచరణ, ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ, అమలు చేయాల్సిన విధివిధానాలపై సమగ్ర చర్చ జరిపారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి, వారి సేవలు, త్యాగాలకు ప్రభుత్వ స్థాయిలో గౌరవం కల్పించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర సాధన కోసం జరిగిన దీర్ఘకాల పోరాటంలో విద్యార్థులు, యువత, ఉద్యోగులు, ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు కీలక పాత్ర పోషించారు. ఉద్యమ సమయంలో అనేక మంది ప్రాణత్యాగాలు చేయగా, మరికొందరు శారీరక వైకల్యాలకు గురయ్యారు. పలువురు ఉద్యమకారులపై కేసులు నమోదై జైలు జీవితం గడపాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. తెలంగాణ ఆవిర్భావానికి తమ జీవితాలను అంకితం చేసిన ఉద్యమకారులకు గుర్తింపు కల్పించాలని చాలాకాలంగా వివిధ వర్గాల నుంచి డిమాండ్లు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఉద్యమ చరిత్రను సంరక్షిస్తూ, ఉద్యమకారుల త్యాగాలను భావితరాలకు చాటిచెప్పే దిశగా ఈ కమిటీ పనిచేయనుంది. ఈ కమిటీకి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశవరావు చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. సభ్యులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్యే-విప్ అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్యే ఎస్. రాములు నాయక్, ఉద్యమకారుడు మోతే శోభన్ రెడ్డి నియమితులయ్యారు. సాధారణ



పరిపాలన శాఖ రాజకీయ విభాగం కార్యదర్శి కమిటీ కన్వీనర్‌గా వ్యవహరించనున్నారు. కమిటీ ప్రధాన బాధ్యతలలో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు స్పష్టమైన ప్రమాణాలను రూపొందించడం, ఆయా ప్రమాణాల ఆధారంగా ఉద్యమకారుల సమగ్ర జాబితాను సిద్ధం చేయడం, వారికి అందించాల్సిన గౌరవాలు, గుర్తింపులు, సంక్షేమ సౌకర్యాలపై ప్రభుత్వానికి సిఫారసులు చేయడం వంటి అంశాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడి సేవలను గుర్తించి, వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం తక్షణమే సిటీస్కాన్ ఏర్పాటు చేయాలి

### ఏరియా ఆసుపత్రి సూపర్‌ండెంట్ నాగేందర్ ను కలిసి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చింతల రవి కుమార్ గుప్తా

ఎల్బీనగర్ 17 మే :వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్తా ఆధ్వర్యంలో వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ నాగేందర్ ని కలిసి సిటీ స్కాన్ పరికరాన్ని తక్షణమే రోగులకు అందు బాటులోకి తీసుకురావాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చింతల రవికుమార్ మాట్లాడుతూ గత ఆరు నెలల క్రితం ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ల సహకారంతో వనస్థలిపురం ఏరియా హాస్పిటల్‌కు సిటీ స్కాన్ పరికరం కేటాయించబడిందని తెలిపారు. అయితే ఇప్పటి వరకు ఆ పరికరం ప్రజలకు అందు బాటులోకి రాక పోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలు మరియు అత్యవసర వైద్య సేవలు అవసరమైన రోగులు సిటీ స్కాన్ సేవలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని, కాలనీ వాసులు ఈ సమస్యను తమ దృష్టికి తీసుకు రావడంతో వెంటనే స్పందించినట్లు తెలిపారు. అవసరమైతే ఈ విషయాన్ని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దృష్టికి మరోసారి తీసుకెళ్లి అతి త్వరలోనే సిటీ స్కాన్ సేవలను ప్రజలకు అందు బాటులోకి తీసుకు రావాలని వివరించినట్లు చింతల రవికుమార్ తెలిపారు. ఈ విషయం పై హాస్పిటల్ సూపరింటెండెంట్ నాగేందర్ సానుకూలంగా స్పందించి వారం రోజులలోగా సిటీ స్కాన్ పరికరాన్ని ప్రజలకు అందు బాటులోకి తీసుకువస్తామని హామీ



ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కొలిశెట్టి సంజయ్ కుమార్, ఫేస్-4 కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ శ్రీధర్ రావు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షులు లగ్గొని శ్రీధర్ గౌడ్, ఉపాధ్యక్షులు ఆనంద్ రాజు, పార్థివాడ బస్తీ అధ్యక్షులు శక్తి కిషోర్, పరమేశ్వర్ గౌడ్, విజయ్, కిషోర్, వంశీధర్ తదితర నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# క్క రాష్ట్రం కీలక నిర్ణయం.. మారిన లిక్కర్ ధరలు..
# చౌక మద్యం ఇక కాస్ట్లీ.. ప్రీమియం బ్రాండ్లు మాత్రం తగ్గింపు..!

పక్క రాష్ట్ర ప్రభుత్వం తన ఎక్సైజ్ విధానంలో చారిత్రాత్మక మార్పులు చేసింది. భారతదేశంలోనే మొదటిసారిగా "ఆల్కహాల్-ఇన్-బెవరేజ్" పన్ను విధానాన్ని ప్రవేశపెట్టింది. గత కొన్ని దశాబ్దాలుగా ఉన్న బల్క్ లీటర్ లేదా బ్రాండ్ ఆధారిత పన్ను విధానానికి స్వస్తి పలికింది. గత కొన్ని దశాబ్దాలుగా ఉన్న బల్క్ లీటర్ లేదా బ్రాండ్ ఆధారిత పన్ను విధానానికి కర్ణాటక స్వస్తి పలికింది. ఇకపై పానీయంలో ఉండే ఆల్కహాల్ శాతాన్ని (ూశ్రీషిశీష్ట్రశీశ్రీ ్రావతీషివఖ్త్రువ) బట్టి మాత్రమే పన్ను విధిస్తారు. ఇందుకోసం ప్రభుత్వం పాత 16 ఎక్సైజ్ ట్యాక్స్ స్లాబ్‌లను 8 స్లాబ్‌లకు తగ్గించింది. ఈ కొత్త విధానం వల్ల సాధారణ/బడ్జెట్ మద్యం ధరలు పెరిగాయి. కానీ ప్రీమియం/ఇంపోర్టెడ్ (విదేశీ) మద్యం ధరలు తగ్గాయి. సాధారణ బ్రాండ్స్‌సామాన్యులు ఎక్కువగా కొనుగోలు చేసే సాధారణ విస్కీ, రమ్, బ్రాందీ, వోడ్కా (ముఖ్యంగా 180 మి.లీ క్వార్టర్ బాటిళ్లు, టెట్రా ప్యాక్‌లు). వంటివి పెంచింది. మొదటి 5 స్లాబ్‌లపై అదనపు ఎక్సైజ్ సుంకాన్ని (ూాజుణ) పెంచడం వల్ల వీటి ధరలు 20% నుండి 30% వరకు పెరిగాయి. ఉదాహరణకు గతంలో రూ.80 కి లభించే ఒక సాధారణ క్వార్టర్ బాటిల్ ధర ఇప్పుడు దాదాపు రూ.105 కి చేరింది. ప్రీమియం, విదేశీ బ్రాండ్లులగ్జరీ బ్రాండ్లు (ఉదాహరణకు: బ్లాక్ లేబుల్, చివాస్ రీగల్, దయాజియో, పెర్నోడ్ రికార్డ్), కొన్ని మైల్డ్/లాగర్ బీర్ల ధరలు తగ్గుముఖం పట్టాయి. 6 నుండి 8వ స్లాబ్‌ల వరకు ఉన్న మద్యంపై సుంకాన్ని 10% నుండి 15% తగ్గించడం వల్ల ఈ ప్రీమియం బ్రాండ్ల ధరలు 16% నుండి 25% వరకు తగ్గాయి. ఒకప్పుడు రూ.5,190 ఉన్న 750 మి.లీ బ్లాక్ లేబుల్ లేదా చివాస్ రీగల్ బాటిల్ ధర ఏకంగా రూ.4,100 కి తగ్గింది. కొన్ని రకాల మైల్డ్ బీర్ల ధరలు కూడా బ్రాండ్‌ను బట్టి రూ.20 నుండి ?75 వరకు తగ్గాయి. గత కొన్ని దశాబ్దాలుగా ఉన్న బల్క్ లీటర్ లేదా బ్రాండ్ ఆధారిత పన్ను విధానానికి కర్ణాటక స్వస్తి పలికింది. ఇకపై పానీయంలో ఉండే ఆల్కహాల్ శాతాన్ని (ూశ్రీషిశీష్ట్రశీశ్రీ ్రావతీషివఖ్త్రువ) బట్టి మాత్రమే పన్ను విధిస్తారు. ఇందుకోసం ప్రభుత్వం పాత 16 ఎక్సైజ్ ట్యాక్స్ స్లాబ్‌లను 8 స్లాబ్‌లకు తగ్గించింది. ఈ కొత్త విధానం వల్ల సాధారణ/బడ్జెట్ మద్యం ధరలు పెరిగాయి. కానీ ప్రీమియం/ఇంపోర్టెడ్ (విదేశీ) మద్యం ధరలు తగ్గాయి. సాధారణ బ్రాండ్స్‌సామాన్యులు ఎక్కువగా కొనుగోలు చేసే సాధారణ విస్కీ, రమ్, బ్రాందీ, వోడ్కా (ముఖ్యంగా 180 మి.లీ క్వార్టర్ బాటిళ్లు, టెట్రా ప్యాక్‌లు). వంటివి పెంచింది. మొదటి 5 స్లాబ్‌లపై అదనపు ఎక్సైజ్ సుంకాన్ని (ూాజుణ) పెంచడం వల్ల



వీటి ధరలు 20% నుండి 30% వరకు పెరిగాయి. ఉదాహరణకు గతంలో రూ.80 కి లభించే ఒక సాధారణ క్వార్టర్ బాటిల్ ధర ఇప్పుడు దాదాపు రూ.105 కి చేరింది. ప్రీమియం, విదేశీ బ్రాండ్లులగ్జరీ బ్రాండ్లు (ఉదాహరణకు: బ్లాక్ లేబుల్, చివాస్ రీగల్, దయాజియో, పెర్నోడ్ రికార్డ్), కొన్ని మైల్డ్/లాగర్ బీర్ల ధరలు తగ్గుముఖం పట్టాయి. 6 నుండి 8వ స్లాబ్‌ల వరకు ఉన్న మద్యంపై సుంకాన్ని 10% నుండి 15% తగ్గించడం వల్ల ఈ ప్రీమియం బ్రాండ్ల ధరలు 16% నుండి 25% వరకు తగ్గాయి. ఒకప్పుడు రూ.5,190 ఉన్న 750 మి.లీ బ్లాక్ లేబుల్ లేదా చివాస్ రీగల్ బాటిల్ ధర ఏకంగా రూ.4,100 కి తగ్గింది. కొన్ని రకాల మైల్డ్ బీర్ల ధరలు కూడా బ్రాండ్‌ను బట్టి రూ.20 నుండి ?75 వరకు తగ్గాయి.

# క్రెడిట్ కార్డు బిల్లును ఈఎంఐలోకి మారుస్తున్నారా..? లాభ, నష్టాలు ఇవే..




క్రెడిట్ కార్డు బిల్లు కట్టలేక చాలామంది ఇబ్బందులు పడుతూ ఉంటారు. అలాంటివారు బిల్లును ఈఎంఐ రూపంలోకి మారుస్తారు. ఇలా మార్చడం వల్ల బిల్లు తగ్గుతుందని, వాయిదాల రూపంలో కట్టవచ్చని అనుకుంటారు. ఇలా చేయడం వల్ల లాభ, నష్టాలు ఏంటి? అనే వివరాలు చూద్దాం. ఈ మధ్య అందరూ క్రెడిట్ కార్డ్ వాడుతున్నారు. క్రెడిట్ కార్డ్ లేనివారంటూ ఎవరూ కనిపించడం లేదు. ఉద్యోగులు, వ్యాపారవేత్తలు అనే సంబంధం లేకుండా సామాన్యుల నుంచి వ్యాపారవేత్తల వరకు ప్రతీఒక్కరూ క్రెడిట్ కార్డ్ వాడుతున్నారు. అంతలా క్రెడిట్ కార్డ్ వినియోగం అనేది పెరిగిపోయింది. బ్యాంకులు కూడా తమ ఆదాయాన్ని పెంచుకునేందుకు క్రెడిట్ కార్డులను తెగ జారీ చేస్తున్నాయి. కస్టమర్లకు ఫోన్ చేసి మరీ క్రెడిట్ కార్డు తీసుకుంటే అనేక డిస్కౌంట్స్ ఇస్తామంటూ ఆఫర్లు మీద ఆఫర్లు ఇస్తున్నాయి. ఈ ఆఫర్లకు ఆశపడి క్రెడిట్ కార్డు తీసుకునేవారు కూడా ఉన్నారు. అయితే క్రెడిట్ కార్డువాడేవారు చాలామంది బిల్లు కట్టలేక.. ఆ బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకుంటారు. ఇలా మార్చుకోవడం వల్ల ఎలాంటి నష్టాలు ఉంటాయి..? బిల్లును ఈఎంఐ రూపంలో కి మార్చుకోవడం వల్ల సిబిల్ స్కోర్ ఎఫెక్ట్ అవుతుందా అనే విషయాలు చూద్దాం.


### సిబిల్ స్కోర్ పెరిగే అవకాశం

బిల్లును ఈఎంఐగా మార్చుకున్నప్పుడు.. టైమ్ ప్రకారం ఈఎంఐ చెల్లించాలి. ఇలాంటి సమయంలో మీ సిబిల్ స్కోర్ పెరుగుతుంది. అంతేకాకుండా క్రెడిట్ యుటిలైజేషన్ రేషియా పెరగకుండా చూసుకోవాలి. ఈ రేషియా 30 శాతంగా ఉంటుంది. దీనిని మించి మీరు ఖర్చు చేస్తే సిబిల్ స్కోర్ పడిపోతుంది. ఇక మీరు ఈఎంఐగా మార్చుకోవడం వల్ల బిల్లు చెల్లించాల్సిన సమయం కూడా పెరుగుతుంది.

### నష్టాలు ఇవే

బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకున్నందుకు ప్రాజెసింగ్ ఫీజ్, జీఎస్టీతో పాటు ఇతర ఫీజులు చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ ఛార్జీలను మీ క్రెడిట్ కార్డు నుంచే బ్యాంకులు తీసుకుంటాయి. ఈఎంఐలు సకాలంలో చెల్లించకపోతే లేట్ ఫీజులు భారీగా ఉంటాయి. వీటిని గమనించుకుని క్రెడిట్ కార్డ్ బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకోవాలి. అవగాహన లేకుండా మార్చుకుంటే మీకే నష్టం జరుగుతుంది.

# గుడ్ న్యూస్.. త్వరలో కూత పెట్టనున్న వందే భారత్ స్లీపర్ రైళ్లు.. డేట్ ఫిక్స్..



వందే భారత్ రైళ్లు ఇండియాలో విజయవంతం కావడం, ప్రయాణికుల రద్దీ పెరుగుతుండటంతో స్లీపర్ రైళ్లను కూడా తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా ప్రయత్నాలు చేస్తోంది. వీటి తయారీ వేగంగా జరుగుతుండగా.. త్వరలోనే ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. ఆ వివరాలు ఏంటో చూద్దాం. వందే భారత్ రైళ్లు ప్రస్తుతం దేశవ్యాప్తంగా సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే. విడతల వారీగా ప్రధాన నగరాలన్నింటికీ ఈ సేవలను కేంద్రం ప్రవేశపెట్టింది. వందే భారత్ రైళ్ల రాకతో లగ్జరీతో పాటు వేగంగా ప్రయాణం చేయగలిగే సదుపాయం ప్రజలుకు అందుబాటులోకి వచ్చింది. అయితే ప్రస్తుతం నడుస్తున్న వందే భారత్ ట్రైన్లలో ఛైర్ కార్, నార్మల్ సిట్టింగ్ మాత్రమే అందుబాటులో ఉంటుంది. స్లీపర్ క్లాస్ ప్రస్తుతం సర్వీసులు అందిస్తున్న వందే భారత్ ట్రైన్లలో అందుబాటులో లేదు. అయతే త్వరలో స్లీపర్ క్లాస్ ట్రైన్లు కూడా అందుబాటులోకి రానున్నాయి. ఈ డిసెంబర్‌లో వందే భారత్ స్లీపర్ రైళ్లను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ మేరకు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ క్లారిటీ ఇచ్చారు. మొదటి ప్రొటోటైప్ స్లీపర్ రైళ్లల్లో కొన్ని సమస్యలు గుర్తించగా.. వాటిల్లో మార్పులు చేస్తున్నారు. వీటి సరిచేసిన తర్వాత మెరుగైన నాణ్యతతో స్లీపర్ రైళ్లు రాబోతున్నట్లు ఆయన చెప్పారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం, అత్యంత ప్రమాణాలతో కూడిన ప్రయాణం అందించేందుకు ఒక్క చిన్న నిర్లక్ష్యం కూడా లేకుండా తీర్చిదిద్దుతున్నట్లు స్పష్టం చేశారు.

# తక్కువ ధరకే సరికొత్త ఇయర్ బడ్స్.. ఎంతసేపు పెట్టుకున్నా ఇబ్బందే ఉండదు..



మార్కెట్లోకి ఇటీవల కొత్త కొత్త ఇయర్ బడ్స్ వస్తున్నాయి. అత్యాధునిక ఫీచర్లు వీటిల్లో ఉంటున్నాయి. సాధారణంగా ఇయర్స్ బడ్స్ ఎక్కువసేపు వాడితే చెవికి కాస్త ఇబ్బందిగా ఉంటుంది. అలాంటి ప్రాబ్లం లేకుండా తాజాగా ఒక కంపెనీ స్కిన్ ఫ్రెండ్లీ ఇయర్ బడ్స్‌ను మార్కెట్లోకి తెచ్చింది. ఇయర్స్ బడ్స్‌ను ఇటీవల ఎక్కువమంది వాడుతున్నారు. సింపుల్‌గా ఉండటంతో పాటు ట్రెండీగా ఉండటంతో స్మార్ట్‌ఫోన్ ఉపయోగించేవారందరూ ఇయర్స్ బడ్స్‌ను కొనుగోలు చేస్తున్నారు. ఏఐ టెక్నాలజీ, వాయిస్ అసిస్టెంట్, నాయిస్ క్యాన్సలేషన్ అంటూ అనేక ఫీచర్లతో ఇయర్ బడ్స్ వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. తాజాగా సెన్‌హైజర్ అనే కంపెనీ సౌండ్‌ప్రొటెస్ ప్లస్ ఇయర్ బడ్స్‌ను భారత్‌లో లాంచ్ చేసింది. దీని ధర ఎంత..? ఎలాంటి ఫీచర్లు ఉన్నాయి? అనే వివరాలు చూద్దాం. సాధారణంగా ట్రాఫిక్, ట్రావెలింగ్ సమయంలో డిస్టబెన్స్ వల్ల ఇయర్ బడ్స్‌లో వాయిస్ సరిగ్గా వినబడదు. కానీ సౌండ్‌ప్రొటెస్ ప్లస్ ఇయర్ బడ్స్ అలాంటి పరిస్థితుల్లో కూడా వాయిస్ క్లియర్‌గా వినిపించే ఫీచర్ తీసుకొచ్చారు. మూడు ఫిల్టర్లతో ఈ ఇయర్ బడ్స్‌ను ప్రవేశపెట్టారు.